విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం, 7 ఆగస్టు 2025 | 8 పేజీలు

డిజిటల్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: ఇటీవల కాలంలో టెక్నాలజీ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో అదే వేగంతో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, బ్యాంక్ మోసాలు, సోషల్ మీడియా మోసాలు, ఫేక్ లింకులు, యూపీఐ మోసాలు మొదలైనవి సామాన్య ప్రజలను లక్ష్యంగా చేసుకుంటూ సైబర్ నేరగాళ్ళు మోసాలకు పాల్పడుతున్నారని అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు జిల్లా ప్రజలకు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటువంటి మోసాలను ప్రజలు ఎలా నివారించాలో కొన్ని సూచనలు చేశారు. మీ ఓటిపిలు, బ్యాంక్ వివరాలు ఎవరికీ చెప్పవద్దు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దు. ఫోన్ కి వచ్చిన అజ్ఞాత వ్యక్తుల మెసేజ్ లు, కాల్స్ కు స్పందించవద్దు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకండి. సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కు కాల్ చేయాలి. 7 ఆన్లైన్ ఫిర్యాదుకు సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు పిర్యాదు చేయాలి. మీ దగ్గర పోలీస్ స్టేషన్ లేదా సైబర్ సెల్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేయండి. ప్రజలను డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరగాళ్ళు మోసాలకు గురి చేయడానికి ప్రయత్నించినట్లయితే ఆ పరిస్థితులలో ప్రజలు సైబర్ సెల్ పోలీసులను ఆశ్రయించాలని, ముందు జాగ్రత్త చర్యలతో అటువంటి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి అవగాహన పొందాలని ఎస్పీ తెలిపారు.

దాడులు మా సంస్కృతి కాదు

- అనుమతి లేకుండా ప్రచారం వెళ్లారు 2లో
- తమ నేతలపై ఒత్తిడి చేశారు
- దాడి మాత్రం ఏకపక్షంగా జరుగలేదు
- టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి

చిగురుటాకులా వణుకుతున్న పులివెందుల

- కొనసాగుతున్న దాడుల పరంపరలు
- భయాందోళనలో వైసిపి శ్రేణులు

విశాలాంధ్ర-పులివెందుల: జెడ్పీటీసీ ఉప ఎన్నికల వేళ పులివెందుల చిగురుటాకులా వణుకుతోంది, దాడుల పరంపరలు కొనసా గుతుండటంతో ఎప్పుడు ఎలాంటి భయోత్పాతం జరుగుతుందోనని వైసిపి శ్రేణులు భయాందోళనకు గురవుతున్నారు.. పులివెందుల జడ్పిటిసి ఎన్నికల సందర్భంగా అటు వైసిపి ఇటు టిడిపి పర్గాల మధ్య విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి సుమారు 7గంటల ప్రాంతంలో ఒక ఫంక్షన్ హాల్ వద్ద ఉన్న స్వతంత్ర అభ్యర్థి అంకిరెడ్డి సురేష్ రెడ్డి అలియాస్ సైదాపురం చంటితో పాటు మరి కొందరిపై టిడిపి వర్గీయులు దాడి చేసి గాయపరిచారని వైసీపీ శ్రేణులు ఆరోపించారు. 2లో

ఓ డెకాయిట్ తరహాలో దాడులు

- రాము, రమేష్‌లపై హత్యాయత్నం 2లో
- పోలీసుల సహకారంతోనే టిడిపి నాయకుల ఆగడాలు
- బిటెక్ రవి అండదండలతో ఈ దుశ్చర్యలు
- ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సంచలన ప్రకటన

కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

- డిఐజి కోయ ప్రవీణ్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ హెచ్చరించారు. దాడుల నేపధ్యంలో ఆయన ఎస్పీ అశోక్‌కుమార్‌తో కలిసి పులివెందుల మండలాన్ని బుధవారం సందర్శించారు. 2లో

పులివెందులలో అరాచకాలు సృష్టిస్తున్నారు..

- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ప్రశాంతంగా ఉన్న పులివెందులలో అరాచకాలు సృష్టిస్తున్నారని, దాడులు పునరావృతం కాకుండా ఉండాలని బుధవారం జిల్లా ఎస్పీని కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, పులి సునీల్‌కుమార్, నిత్యానంద రెడ్డి, షఫీలు ఎస్పీకి వినతి పత్రం సమర్పించారు. 2లో

హార్సిలీ హిల్స్‌లో సుందరీకరణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-మదనపల్లె: ఆంధ్ర ఊటీ హార్సిలీహిల్స్‌లో పలు సుందరీకరణ పనులను చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. బుధవారం బి.కొత్తకోట పరిధిలోని ఆంధ్ర ఊటీగా పిలువబడి ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో పలు సుందరీకరణ పనులలో భాగంగా వెల్కమ్ టు హార్సిలీ హిల్స్ బోర్డును, హరిత హోటల్ ఎదురుగా ఉన్నటువంటి కూడలిలో వాటర్ ఫౌంటెన్‌ను, రెవెన్యూ శాఖ సహకారంతో హోటల్ బ్రీజోరా కలెక్టర్ ప్రారంభోత్సవం చేసి 2లో

నువ్వా.. నేనా...

పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అటు టిడిపి ఇటు వైసిపి రెండుపార్టీలు తగ్గేదేలేదన్నట్లుగా ఉంది. పోటీ నువ్వా నేనా అన్న రీతిలో రసవత్తరంగా సాగుతోంది. ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం పూర్తవడంతో ఎన్నికల ప్రచారం కూడా ఊపందుకుంది. ఇక విజయంపై ఎవరిధీమా వారు వ్యక్తంచేస్తున్నారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికలు ఏడాదిలో సమీపిస్తున్న నేపథ్యంలో పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలు ఉండదని భావించారు. అయితే ఎన్నికల సంఘం ఒక్కసారి ఉప ఎన్నిక నోటిఫికేషన్ జారీ చేయడంతో ప్రధాన పార్టీలపై టిడిపి, వైసిపిలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.

- ఊపందుకున్న ఉప పోరు
- విజయంపై ఎవరి ధీమా వారిదే..

విశాలాంధ్ర-పులివెందుల: వైసిపి అభ్యర్థిగా తుమ్మల హేమంత్‌రెడ్డి, కూటమి అభ్యర్థినిగా మారెడ్డి లతారెడ్డిల మధ్య నువ్వా నానే అన్న రీతిలో పోటీ సాగుతోంది. ఇప్పటికే ఆయా పార్టీల అగ్రశ్రేణి నాయకులందరూ ప్రచారం ప్రారంభించారు. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ఇరుపార్టీల నాయకులు పోటీ పడుతున్నారు. ఉద్యోగాలు, సమస్యల పరిష్కారం ఇవన్నీ ఇప్పుడు తెరపైకి వచ్చాయి. హామీలమీద హామీలు గుప్పిస్తున్నారు. ఇక ఓటర్లకు రాచమర్యాలు కూడా కొదువలేదు. దీంతో పల్లెటూళ్లలో ఎన్నిక సందడి స్పష్టమవుతోంది. పులివెందుల జెడ్పీటీసీ తుమ్మల మహేశ్వరరెడ్డి మృతి చెందడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. 2లో

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

- జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- ప్రమాదాలు జరిగే రహదారులపై ఎన్ఫోర్స్‌మెంట్ చర్యలను కఠినతరం చేయాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: రోడ్డు భద్రత చర్యల ఆంక్షలను జిల్లాలో మరింత కఠినతరం చేసి..రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. 2లో

సంక్షిప్త వార్తలు

తల్లిపాలు ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

విశాలాంధ్ర-వాల్మీకిపురం: తల్లిపాలు ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సిడిపివో భారతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కుమ్మరస్ట్రీట్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భవతులకు అవగాహన కల్పించారు.

మాల మృత వీరులకు ఘన నివాళి

విశాలాంధ్ర-పీలేరు: చుండూరు మాల మృత వీరులకు స్థానిక మాల మహానాడు కార్యాలయంలో అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్‌కుమార్ పాల్గొన్నారు.

చిగురుటాకులా వణుకుతున్న పులివెందుల

ఈ దాడులు పరంపరం కొనసాగు తూనే ఉన్నాయి. తాజాగా బుధవారం జెడ్పి టిసి వైసిపి అభ్యర్థి హేమంత్ రెడ్డి తరపున నల్లగొండువారిపల్లెకు ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వేముల మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి అలియాస్ వేల్పుల రాములను నల్లపురెడ్డిపల్లి నుంచి వందల సంఖ్యలో టిడిపి వర్గీయులు వెళ్లి కర్రలు రాళ్లతో విచక్షణారహితంగా దాడులకు తెగబడినట్లు వైసిపి శ్రేణులు ఆరోపిస్తున్నారు. గాయపడిన రమేష్ యాదవ్, రాములను వైద్య చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. ముస్ముందు వైసీపీ నాయకులపై మరిన్ని దాడులు జరుగుతాయోనన్న భయం ఆ పార్టీ నేతల్లో గుబులు పుట్టిస్తోంది. ఏది ఏమైనా ఈనెల 12వ తేదీన జరుగునన్న పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక ప్రశాంత ంగా జరగాలని, అందుకు పోలీస్ యంత్రా ంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తుల మధ్య జరుగుతుందన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే తమ ధ్యేయమన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా లేదా కవ్వింపు చర్యలకు పాల్పడినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన మరోమారు హెచ్చరికలు జారీ చేశారు. ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరుగుతాయని, వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. విలేకరులతో సమావేశంలో ఎస్పీ అశోక్‌కుమార్, డిఎస్పీ మురళీనాయక్, రూరల్, అర్బన్ సిఐలు ఎస్‌వి రమణ, చాంద్‌బాషాలు పాల్గొన్నారు.

ఓ డెకాయిట్ తరహాలో దాడులు

మొదటి పేజీ తరువాయి

విశాలాంధ్ర-పులివెందుల: ఎక్కడా, ఎన్న డూలేని విధంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు డెకాయిట్ తరహాలో వైసిపి శ్రేణులపై దాడులకు తెగబడుతున్నారని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆరోపించారు. దాడుల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గెలుపు కోసం టిడిపి వర్గీయులు ఇంత తాపత్రయ పడతారని తాను అనుకోలేదన్నారు. తమపార్టీ నాయకులు వెళ్లిన విషయాన్ని గ్రహించడం వివిధ వాహనాల్లో రావడం దాడులు చేసి వెళ్లిపోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. మంగళవారం రాత్రి తమ నాయకుడు అంకిరెడ్డి సురేష్‌రెడ్డిపై భౌతిక దాడులకు దిగారని, అదే తరహాలో అదే గ్యాంగ్ బుధవారం నల్లగుండువారిపల్లెలో తమపార్టీ నాయకులు వేల్పుల రాము, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌లపై దాడులు చేశారన్నారు. ఒకరకంగా వాళ్లిద్దరిని సుత్తి తీసుకుని హత్య చేసే ప్రయత్నానికి ఒడిగట్టారన్నారు. పోలీసులు సహకారంతో బిటెక్ రవి అండదండలతో ఈ దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. పులివెందుల జెడ్పీటీసీ పరిధిలో 10600 ఓట్లు ఉన్నాయన్నారు. ఈ ఓట్లలో ఎక్కువ సంఖ్య వైసిపి నాయకులను టార్గెట్ చేసి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయిస్తున్నారని తెలిపారు. ఎన్నికల రోజున వారందరిని అదుపులోకి తీసుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తాము అటు పోలీసులు ఇటు టిడిప నాయకులు ఎవరితో యుద్ధం చేయాలో అర్థంకావడంలేదన్నారు. ఎవరితో యుద్ధం చేయాలో త్వరలో ప్రతిస్తామని ఆయన వెల్లడించారు.

దాడులు మా సంస్కృతికాదు

మొదటి పేజీ తరువాయి

విశాలాంధ్ర-పులివెందుల: దాడులు చేయ డం మా సంస్కృతికాదని టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి స్పష్టంచేశారు. దాడుల అనంత రం ఆయన స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దాడుల గురించి సొంత మీడియా, సొంత చానళ్లలో గగ్గోలు పెడుతుండటాన్ని చూసి తాను ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఉప ఎన్నికల సందర్భంగా వైసికి నాయకులకు కనపల్లె, ఇ కొత్తపల్లె గ్రామాల ప్రచారానికి పోలీసులు అనుమించారన్నారు. ఈ నేపధ్యంలో ఎంపీ అవినాష్‌రెడ్డి కూడా ఆయా గ్రామాలకు వెళ్లి ప్రచారం కూడా నిర్వహించారన్నారు. ఇదిలావుండగా తమకు నల్లగుండువారిపల్లె గ్రామంలో ప్రచారం చేసుకునేందుకు పోలీసులు అనుమతించారన్నారు. సాయంత్రం తాము ప్రచారానికి వెళ్లాల్సి ఉందన్నారు. ఈ లోపు వైసిపి నేత వేల్పుల రాము, రమేష్‌యాదవ్ మరికొందరు అనుమతి లేకున్నా నల్లగుండువారిపల్లెకు వెళ్లారు. అక్కడ తమకు అనుకూలురు, ఆనుయాయులు, ఏజెంట్ల వద్దకు వెళ్లి ఒత్తిడి తీసుకొచ్చారన్నారు. తమను వైసిపి నాయకులు ఒత్తిడి చేస్తున్నారంటూ తమపార్టీకి చెందిన వారు తమకు తెలిపారన్నారు. కాగా మంగళవారం పులివెందుల పట్టణంలో స్వతంత్ర అభ్యర్థి అంకిరెడ్డి సురేష్‌రెడ్డిపై దాడి జరిగిన సంఘటనకు సంబంధించి దాడిలో సంబంధంలేని వేములకు చెందిన ఎస్సీ వ్యక్తి ధనుంజయ పేరు స్టేషన్‌కు ఎఫ్ఐఆర్ నమోదు చేయించారన్నారు. అయితే నల్లగుండువారిపల్లెలో కనిపించిన ధనుంజయను చూసిన వేల్పుల రాము కులంపేరుతో అసభ్యకరంగా దూషించారన్నారు. దీంతో అక్కడ పరస్పరం గొడవ జరిగిందన్నారు. ఘర్షణ జరిగిన మాట వాస్తవమేనని, అయితే అది ఏకపక్షంగా జరిగిన దాడి కాదని తేల్చిచెప్పారు. అసలు విషయాలు తెలుసుకోకుండా తమపై నేరాన్ని మోపుతున్నారన్నారు. కాగా నందం సుబ్బయ్య హత్య కేసు ఓపెన్ చేస్తే అసలు నిందితులు బయటకు వస్తారన్నారని, వారి బండారం బయటపడుతుందన్నారు. మాకు పోలీసులే అవసరంలేదన్నారు. కానీ వాస్తవాలు తెలుసుకోకుండా సొంత మీడియా, నానల్ ఉందని ఇష్టానుసారంగా తమపై దురుద్దేశాన్ని అంటగడుతూ ప్రచారం సబబుకాదన్నారు. ఇప్పటికైనా తాము కూడా ధనంజయపై జరిగిన దాడికి సంబంధించి ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు వాస్తవాలు మాట్లాడాలని హితవు పలికారు.

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ హాలులో.. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న రహదారులపై ఎన్ఫోర్స్మెంట్ చర్యలను కఠినతరం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారుల్లో డివైడర్లను బ్రేక్ చేసి.. వాహన ప్రమాదాలకు అవకాశం కల్పిస్తున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలన్నారు. రియల్టర్లు, రాజకీయ ప్రమేయాలకు స్పందించకుండా రోడ్డు భద్రతా ఆంక్షలను పాటించాలన్నారు. ఎన్ఫోర్స్ మెంట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎక్కడయినా ప్రమాదాలు సంభవించ కుండా చూడాలన్నారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంబంధిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో.. 108వాహన సేవలు సకాలంలో అందేలా సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యా సంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు, అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్‌ల వద్ద సిసి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మలుపుల వద్ద బ్యారికేడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. జాతీయ రహదారుల్లో రోడ్డు సేఫ్టీ కన్సల్టెంట్ ను నియమించుకుని రోడ్డు ప్రమాదాలపై అనాలిసిస్ చేసి ప్రమాదాలను అరికట్టాలన్నారు.అలాగే స్పీడ్ లిమిట్ డిస్ప్లే బోర్డ్స్ లను ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్,సీట్ బెల్ట్ లేకుండా వాహనం నడపడం, పరిమితికి మించి ఆటోలు నడపడం, బస్సులు ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్, పోలీసు శాఖల ఆధ్వర్యంలో అంతర్ జిల్లా సరిహద్దుల చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. గువ్వల చెరువు ఘాట్ రోడ్డు ప్రమాదాలపై టోల్ గేట్ ల వద్ద పాంప్లేట్ ముద్రించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గువ్వల చెరువు ఘాట్ దిగే మలుపు వద్ద రోడ్డును విస్తరించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు ఫైల్ చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్, అధిక జన సంచార ప్రాంతాల్లో రోడ్డు భద్రతా చర్యల్లో ఆయా మున్సిపల్ కమిషనర్లు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం రూల్స్ అతిక్రమించే వారిపై ఫైన్లు, కేసులు నమోదు చేయాలన్నారు. అన్ని విద్యా సంస్థల్లో రహదారుల భద్రతకు అవసరమైన నియంత్రణ చర్యలు, అత్యవసర సహాయక చర్యలు, నియమ నిబంధనలు మొదలైన వాటిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కమిటీ సభ్యులైన రోడ్ సేఫ్టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జి.వి రమణ, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, విద్యుత్ శాఖల ఎస్.ఈ.లు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు,కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో అరాచకాలు సృష్టిస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ సానుభూతి పరులు సురేష్ కుమార్ రెడ్డి, అమరేశ్వర రెడ్డిల పై దాడి అమానుషం.. వివాహానికి వెళ్తున్న వీరిపై టీడీపీ నాయకులు మూకుమ్మడిగా దాడి చేశారన్నారు.వారిని చంపాలని అధికార పార్టీ నాయకులకు చెందిన అనుచరులు దాడులు చేశారు. శాంతియుతంగా ఉన్న పులివెందులలో అరాచకాలు సృష్టిస్తున్నారు. పులివెందులలో భయాందోళనలకు గురి చేసేలా అల్లర్లు చేస్తున్నారు.దాడి చేసిన దుండగులపై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు లేవన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగేలా చూడాలి..ఎటువంటి అల్లర్లకు ఆస్కారం లేకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారనీ తెలిపారు. వైసీపీ సానుభూతి పరులపై. బైండోవర్ పెడతామని బెదిరిస్తున్నారు..టీడీపీ నాయకుల మాట విని దాడులు చేస్తే చూస్తూ ఊరుకుని కూర్చునే వారు లేరన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని ఎన్నికలు శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించారు...అనవసరమైన నిందలు, ఆరోపణలు చేస్తూ ప్రజలలో అపోహలు సృష్టిస్తున్నారు2019 నుండి 24 వరకు జగన్ సీఎం గా ఉండగా ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు.టీడీపీ నాయకులు స్వేచ్ఛగా తిరగలేదా...?రాంగోపాల్ రెడ్డి పట్టభధ్రుల ఎమ్మెల్సీ గా నిలబడితే ఎక్కడైనా గొడవలు జరిగాయా అని ప్రశ్నించారు.ప్రజలు అన్ని గమనిస్తూనే ఉంటారు..ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు స్వచ్ఛందంగా జగన్ పర్యటనకు తరలివస్తున్నారు. జిల్లాను ప్రశాంతంగా ఉండేలా చూడాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

నువ్వా.. నేనా...

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో మహేశ్వరరెడ్డి కుమారుడు హేమంత్ రెడ్డి వైసిపి అభ్యర్థిగా బరిలో నిలిచారు. పోటీగా కూటమి అభ్యర్థిని పులివెందుల అసెంబ్లీ బిటెక్ రవి సతీమణి లతారెడ్డి పోటీ చేస్తున్నారు. ఒకరు సానుభూతిపై మరొకరు సంక్షేమంపై ఆశలు పెట్టుకున్నారు. కాగా ఇటీవల కాలంలో వందల సంఖ్యలో వైసిపి నుంచి టిడిపిలోకి వలసలు వెళ్లడం వైసిపికి మింగుడుపడలేదు. కేవలం ఒకరిద్దరు నాయకులు వెళ్లినంత మాత్రాన పార్టీకి వచ్చే నష్టమేమీలేదని, కార్యకర్తలందరూ తమవైపే ఉన్నారంటూ తమ్ముక గెలుస్తామని వైసిపి కేడర్ ధీమా వ్యక్తంచేస్తోంది. సూపర్‌సిక్స్ పథకాలు తమ అభ్యర్థిని గెలిపిస్తాయంటూ టిడిపి ఆశాభావం వ్యక్తంచేస్తోంది. ఇదిలావుండగా జగన్ ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఆయుధాలుగా చేసుకుని వైసిపి నాయకులు ప్రచారం చేస్తుండగా, సూపర్‌సిక్స్, సుపరిపాలన వంటి అంశాలను ఆయుధాలుగా మలచుకుని కూటమి నాయకులు ప్రచారం సాగిస్తున్నారు. పులివెందుల జెడ్పీటీసీ పరిధిలో కనంపల్లె, ఇ కొత్తపల్లె, ఎర్రబల్లె, అచ్చవెల్లి, రచ్చుమర్రిపల్లి తుమ్మలపల్లి గ్రామాలున్నాయి. మొత్తం 10వేల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. ఈ జెడ్పీటీసీ విజయాన్ని అటు వైసిపి ఇటు టిడిపి రెండు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తంచేస్తున్నారు. ఓటర్లు ఎవరికి పట్టం కడుతారన్న అంశం ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు వేచిచూడాల్సిందే.

హార్సిలీ హిల్స్‌లో సుందరీకరణ పనులు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

వినాయక స్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ లోని ప్రధాన కూడళ్లలోని పలు సుందరీకరణ చేసిన పనులను పరిశీలించారు. హార్సిలీహిల్స్‌లో పర్యాటకులను ఆకర్షించేందుకు వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. హార్సిలీ హిల్స్ పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య పనులకు సంబంధించి ఏజెన్సీల ద్వారా కొత్తగా పారిశుద్ధ్య కార్మికులను త్వరలో ఏర్పాటు చేసే విధంగా చూస్తామన్నారు. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెక్యూరిటీ గార్డులను నియమించడం జరుగుతుందని, అలాగే పర్యాటక కేంద్రం నందు మద్యం, మత్తు పదార్థాలు సేవించి, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం పర్యాటకులకు ఇబ్బందులు కలగచేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. పర్యాటకులకు భద్రత కల్పించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు తాసిల్దార్ భావజాన్, ఎంపీడీవో కృష్ణవేణి, సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలపై గర్భవతులకు అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక జామియా మసీద్ వీధిలోని అంగన్‌వాడీ కేంద్రం నందు తల్లి పాల వారోత్సవాల సంధర్భంగా తల్లి పాల ప్రాముఖ్యత గురించి గర్భవతులకు మరియు తల్లులకు వైద్యాధికారి డా.భరత్ నారాయణ మరియు డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి వెంకటేశ్వర్లు అవగామణ కల్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1వ తేది నుండి 7వ తేది వరకు జరుగుతాయని, తల్లి పాలు మనం ఇచ్చే తొలి టీకాతో సమానమని, బిడ్డ పుట్టిన వెంటనే అరగంటలోపల తల్లిపాలు పట్టించడం సంపూర్ణ ఆరోగ్యానికి మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్‌వైజర్ ఆదిలక్ష్మి, ఏఎన్ఎం రాజేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు సుజాత, నీలోఫర్, నూర్జహాన్, ఆయా మరియు ఆశాలు పాల్గొన్నారు.

బాబు షూరిటీ మోసం గ్యారంటీ అన్న చందగా కూటమి పాలన

విశాలాంధ్ర-వాల్మీకిపురం: అధికారం లేనప్పుడు కార్యకర్తల కష్టనష్టాల్లో తోడుగా ఉండే వారినే నాయకుడంటారని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక బైపాస్ రోడ్డులో మండలస్థాయి వైకాపా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ గత ఎన్నికల్లో బాబు ఇచ్చిన హామీలన్నీ ఉత్తమాటలేనని తేలిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు కేశవరెడ్డి, శివారెడ్డి, నీళ్లభాస్కర్, శ్రీధర్ రాయల్, చంద్రశేఖర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బదిలీ

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ రఫీ మదనపల్లెకి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రాజంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించే రాజును కొండాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

కమీషనర్‌ను కలిసిన కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ కమీషనర్ రవిచంద్రా రెడ్డిని బుధవారం ప్రొద్దుటూరు కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని శివాలయం సెంటర్ నుండి కశెట్టి స్కూల్ వరకు ఉన్న ప్లాట్ ఫార్మ్‌పై మ్యాన్ హోల్స్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు పూడికలు తీయించాలని, వర్షపు నీరు రోడ్లపై నిలవకుండా చేయాలని అందుకు తగిన ప్రణాళిక రచించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. అదేవిధంగా 13వ వార్డులోని పలు అభివృద్ధి పనులు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు.

టీబీ స్కిన్ టెస్ట్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రధానమంత్రి టీబీ ముక్తభారత అభియాన్‌లో భాగంగా టీబీ ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్‌లో సీవై-టీబీ స్కిన్ టెస్ట్ పట్టణంఓలని స్థానిక జిల్లా ఆసుపత్రిలోని సిబ్బంది అందరికి వ్యాధి నివారణలో భాగంగా టీబీ టెస్ట్‌ను చేశారు. మన శరీరంలో ఎటువంటి ఇన్ఫెక్షన్ ఉన్నాయో తెలుస్తుందని, ఇన్ఫెక్షన్ ఉంటే వెంటనే వారికి రక్త పరీక్ష, ఎక్స్ రే, గళ్ల పరీక్ష చేయించుకోవాలని సిబ్బంది సూచించారు. ఈ పరీక్షలో పాజిటివ్ అని తెలిస్తే టిబి మందులు పెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రూపనాధ్, ఆర్ఎంఓ గోపాల్, టీబీ యూనిట్ ఎంపీహెచ్ఎస్ రాజారత్నం, టీబీ సూపర్‌వైజర్ హుస్సేన్ బాషా, టీబీహెచ్‌వీ గురుప్రసాద్, సిద్ధారెడ్డి, ఎల్‌టీ విజయ్, వీణ, సుజాత, స్టాఫ్ నర్స్ భవ్యలు పాల్గొన్నారు.

బీమాతో మీ కుటుంబానికి ధీమా

విశాలాంధ్ర-సంబేపల్లె: బీమాతో ప్రతి కుటుంబం ధీమాగా ఉండవచ్చుని, ప్రతి ఒక్కరూ భీమా చేసుకోవాలని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సుశాంత్ కుమార్ తెలిపారు. బుధవారం శెట్టిపల్లి కస్పాలో భీమా పథకాలపై ప్రజల కొరకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన యోజన బీమా పథకం కింద 18 నుండి 50 సంవత్సరాల లోపు వారు సంవత్సరానికి 436 రూపాయలు ప్రీమియం చెల్లించి బీమా పొందవచ్చు అన్నారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించడమే తమ శాఖల ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ శెట్టిపల్లి శాఖ బ్రాంచ్ మేనేజర్ అరుణ కుమారి, ఎస్ హెచ్ సి సభ్యులు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ సమస్యలపై

సీపీఐ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ మున్సిపల్ వర్కర్స్ సమస్యలపైన బుధవారం నాడు స్ధాణిక పెన్నానగర్‌లోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి చైతన్య ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రొద్దుటూరు యూనిట్ అధ్యక్షుడు బి.రామయ్య మాట్లాడుతూ జీవో నెంబర్ 36విడుదల అయ్యి చాలా కాలం అయినప్పటికి ఆ జీవో ప్రకారం కార్మికులకు 26వేల రూపాయల వేతనాన్ని చెల్లించడం లేదని ఇది ప్రభుత్వానికి కార్మికుల పట్ల ఉన్న పక్షపాత వైఖరికి నిదర్శణమని అన్నారు. అంతేకాక సమానమైన పనికి సమాన వేతనం అని సుప్రింకోర్టు తీర్పునిచ్చినప్పటికి ఈ ప్రభుత్వాలు ఖాతరు చేయడం లేదని ఇది మన రాజ్యాంగానికి వ్యతిరేకమని ఆయన దుయ్యబట్టారు. అలాగే స్కూల్ స్వీపర్స్‌కు, టాయిలెట్ వర్కర్స్‌కి 21వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. దాంతో పాటు సరెండర్ లీవ్స్, గ్రాట్యూటి, ఇంతవరకు రావాల్సిన అరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఆరు డీఏలను వెంటనే చెల్లించాలని, అలాగే చాలీచాలని జీతాలతో బ్రతుకు సాగిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్‌కి సంక్షేమ పథకాలను ఎలాంటి కోతలు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. డైలీ వేజ్ వర్కర్స్‌ను కాంట్రాక్ట్ వర్కర్స్‌గా తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కార్మికకుల సంతానానికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, పీఎఫ్ ఖాతాలను సక్రమంగా అమలు పరచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ స్టేట్ యూనిట్ సమ్మెకు సిద్ధమవుతున్నదని ఆయన తెలిపారు. అందులో భాగంగా 9వ తేదిన కార్మికులు టూల్ డౌన్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ కార్మికులు తమ న్యాయమైన కోర్కెల కోసం ఎటువంటి ఉద్యమాలు చేసిన దానికి కాంగ్రేస్ పార్టీ సంపూర్ణమైన మద్దతు తెలుపుతుందని తెలిపారు. అలాగే ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఏఐబిఈఏ కోఆర్డినేటివ్ కమిటి సెక్రటరీ గంగా సుధాకర్, ఎంపీజే నాయకులు సలీం, రిటైర్డ్ టీచర్ రషీద్‌ఖాన్ తదితరులు కార్మికులకు మద్దతుగా ప్రసంగించారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మధు, నాగరాజు, శ్యామ్, గురుమూర్తి, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ నాయకురాలు లక్ష్మిదేవి, అరుణ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెయింటర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పెయింటర్స్ యూనియన్ 5వ సమావేశం హరి అధ్యక్షతన బుధవారం నాడు జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మేస్త్రీలు అందరూ ప్రెసిడెంట్‌గా యు.నాగేంద్ర, వైస్ ప్రెసిడెంట్‌గా వి.వెంకటకృష్ణ, సెక్రటరీగా పూసల యేసోబు, జాయింట్ సెక్రటరీగా జిఎస్ఎం బాషను, ట్రెజరరీగా పి.సాంబయ్యను, జాయింట్ ట్రెజరర్‌గా ఎం.చిన్నా, అదేవిధంగా సలహాదారులుగా ఎం.మత్తయ్య, వి.ప్రసాద్ రావు, కుంబ బాలదాసు, జి.శివప్రసాద్, రొక్కం సుబ్బరాయుడు, పి.రవి, జె.మధుసూధన్, ఎస్.సిరాజుద్దీన్, చంద్ర, జి.హరి నారాయణ, చంద్రారెడ్డి, బాషాలను ఎన్నుకున్నారు. ఈ సంధబ్బంగా ప్రెసిడెంట్ యు.నాగేంద్ర మాట్లాడుతూ ప్రొద్దుటూరు పెయింటర్స్ యూనియన్‌కు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. సెక్రటరీ యేసోబు మాట్లాడుతూ ప్రొద్దుటూరు పెయింటర్స్ యూనియన్ మేస్త్రీలు, సీనియర్ మేస్త్రీలు కలిసి నన్ను సెక్రటరీగా ఎన్నుకున్నారు. ఈ యూనియన్‌లోని పెయింటర్స్ అందరికి ప్రభుత్వం తరపున ఏమేమి అవకాశాలు ఉన్నాయో ఎలాంటి ఇబ్బందులకైనా ఈ యూనియన్ తరపున శాయశక్తులా కృషి చేస్తానని ఈ సమావేశంలోని అందరి తరపున హామి ఇస్తున్నట్లు తెలిపారు.

కన్నుల పండువగా వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : భూత భవిష్యత్తు వర్తమాన రచించిన జగద్గురువు శ్రీమద్వి రాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం లో నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండ పంలో అశేష జనవాహిని మధ్య కన్నుల పండుగగా శ్రీ గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మాస కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులకు ప్రత్యేకంగా ఏర్పాట్లను ఆలయపిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,పర్యవేక్షణలో దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చినట్లు ఈ కళ్యాణ మహోత్సవ విగ్రహ దాతలు బెంగళూరు వాస్తవ్యులు గౌరీ శంకర్ వారి కుటుంబ వారు అంద జేశారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని లో బ్రహ్మశ్రీ పాణ్యం దత్త శర్మ గారిచే ప్రవచనం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వైభవం ప్రవచనం నిర్వహిం చారు. ఈ కళ్యాణ మహోత్సవానికి తిలకించడానికి రాష్ట్ర నను మూల నుంచి అధిక సంఖ్యలు భక్తులంద రూపాల్గొన్నారు .[ņ రాజగోపురం కట్టించిన దాత రమణయ్య యాదవ్ ,ప్రొద్దుటూరు కృష్ణమాచార్యులు స్వామి , ఆలయం అర్చకులు, విశ్రాంతి ఉద్యోగస్తులు, స్థానిక ప్రజలు భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను వేధిస్తున్న

జెఈని సస్పెండ్ చేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : ఉద్యోగులను, కార్మికులను వేధించడం, అవినీతికి మారుపేరుగా నిలిచిన పెండ్లిమర్రి సెక్షన్ విద్యుత్ జూనియర్ ఇంజనీర్ శివ కుమార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మిట్టమీద పల్లెలోని సెక్షన్ కార్యాలయం నందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా పెండ్లిమర్రి సెక్షన్ జూనియర్ ఇంజనీర్ ఉద్యోగులు కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తించడం, వేధించడం, జరుగుతున్నదని వారన్నారు. ప్రతిదానికి ఉద్యోగుల యొక్క వేతనాలను కట్ చేస్తానంటూ బెదిరించడం కట్ చేయడం జరిగిందన్నారు. వేతనాలను కట్ చేసే అధికారం ఎవరికి లేదని ఏదైనా ఉద్యోగి తప్పు చేస్తే వారికి నోటీసు ఇచ్చి కట్ చేయాలని ఎలాంటి కార్మిక చట్టాలను అనుసరించకుండా ఇష్టానుసారంగా ఒక నియంతలాగా వ్యవహరించడం సరైనది కాదని వారు అన్నారు. ఇలాగే ప్రజల పట్ల కూడా దురుసుగా ప్రవర్తించడం చెయ్యి తడవనీదే పని జరిగే పరిస్థితి లేదని వారన్నారు. ఈయన వేధింపుల మూలంగా కొంతమంది షిఫ్ట్ ఆపరేటర్లు రోగాల బారిన కూడా పడ్డారని వారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఇతనిపై తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పై స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కెసి బాదుల్లా, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేష్ నాగిరెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మునయ్య, కాంటాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హరి కేశవరెడ్డి, విశ్వనాథ్, రామకృష్ణ, జగదీష్ చంద్రగంగిరెడ్డి, నిత్యానంద రెడ్డి నాయకత్వం వహించారు.

10 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని అన్నమయ్య జిల్లా డీఎఫ్ఓ ఆదేశాల మేరకు మరియు మదనపల్లి సబ్ డిఎఫ్ఓ సూచన మేరకు సానిపాయి రేంజ్ రాయవరం సెక్షన్ సుండుపల్లి బీట్ లోని సద్దికోళ్ల వంక చెక్ పోస్ట్ దగ్గర నాకా బంది నిర్వహించి తనిఖీ చేస్తుండగా ఉదయం కారు అతివేగంగా వచ్చి బ్యారికేడు వేసిన విషయమును పసిగట్టిన డ్రైవర్ సుండుపల్లె రహదారిపై అతివేగంగా వెళ్లగా తమ సిబ్బంది వాహనాన్ని వెంబడించిగా సిబ్బందిని చూసి వాహనం నిలిపేసి ఇద్దరు వ్యక్తులు పరారు కాగా హుండాయ్ వాహనం తనిఖీ చేయగా అందులో 10 ఎర్రచనం దొంగలు వాటి బరువు సుమారు 326 కేజీలు హుండాయ్ వాహనంతో కలిపి 6,లక్షల రూపాయలు ఉంటుందని,ఈ వాహన తనిఖీలలో రాయవరం డిఆర్ఓ ఎస్ రమేష్ బాబు, సుండుపల్లి ఎఫ్‌బిఓ అంజన స్వాతి,వానరాచపల్లి ఎఫ్‌బిఓ గౌషా,బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారని రేంజ్ అధికారి వైసిరెడ్డి తెలిపారు.

గొర్రెల మార్కెట్ ప్రారంభం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: వాల్మీకిపురం టమాటా మార్కెట్ ఆవరణలో బుధవారం గొర్రెల సంత అటహాసంగా ప్రారంభమైంది. మార్కెట్ యార్డ్ చైర్మన్ కోసూరు చంద్రమౌళి, ప్రముఖుల సమక్షంలో గొర్రెల సంతను ప్రారంభించారు. ఈ సంతకు వివిధ ప్రాంతాలకు సంబంధించిన వ్యాపారస్తులు, గొర్రెల అమ్మకం దారులు కొనుగోలుదారులకు స్వాగతం పలికారు. ప్రతి బుధవారం వాల్మీకిపురం టమాటా మార్కెట్ యార్డ్ నందు గొర్రెల సంత జరుగుతుందని గొర్రెల వ్యాపారస్తులు రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రముఖులు కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కురువ సంఘం డైరెక్టర్ వల్లిగట్ల రమణ, మాజీ సింగల్ విండో డైరెక్టర్ కోసూరి రమేష్, మాజీ సర్పంచ్ రాజేంద్ర ఆచారి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భయ్యా రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ చాను తలిగొండ చంద్రబాబు, జనసేన పార్టీ మండల కన్వీనర్ రెడ్డప్ప, డిష్ బ్రదర్స్ గోవిందు, సాంబ, మురళి, ఆది ఎండి యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి: చక్రధర్

విశాలాంధ్ర-పీలేరు: పాఠశాలల్లోకి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులను, తల్లిదండ్రులను తప్ప, మిగతా ఎవరిని అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర చక్రధర్ డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ఉందని అన్నారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలపై, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు బయటికి రాకుండా విద్యార్థుల నోరునొక్కే ప్రయత్నమే ఇదని తెలిపారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో విద్య వ్యాపారాన్ని అక్కడ జరిగే అనేక అన్యాయాలను విద్యార్థి సంఘాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు. ఈ ఉత్తర్వులను రద్దు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యార్థి యువజన సంఘాలతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

పెండింగ్ అరియర్స్ అడిగితే ఉగాదికి ముడి పెట్టడం ఏంటి

విశాలాంధ్ర-మదనపల్లె: పెండింగ్ అరియర్స్ అడిగితే ఉగాదికి ముడి పెట్టడం ఏంటని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు ప్రశ్నించారు. బుధవారం స్థానిక మదనపల్లి ఎస్టీయు భవన్ నందు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ ముబారక్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ మున్సిపల్ పర్మినెంట్ కార్మికుల పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ లైన్ క్యాష్మెంట్, 6డి ఏ లు, రిటైర్డ్ కార్మికుల గ్రాట్యూటీ విడుదల చేయమని రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు ఆందోళనలు చేసి తెలియజేస్తున్న పట్టించుకోని దశల్లో ఆగస్టు మాసంలో సమ్మెకు వెళ్తామని సమ్మె నోటీస్ ఇచ్చి దసరా వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ కార్మికులకు పెండింగ్లో ఉన్న పెండింగ్ లో ఉన్న అరియర్లు ఉగాది నాటికి చెల్లిస్తామని చెప్పడం దాటవేత ధోరణి తప్ప చిత్తశుద్ధి లేదని వారన్నారు. మున్సిపల్ రంగ%ళ్%లో ఔట్ సోర్సింగ్ విధానంలో పారిశుద్ధ్య ఇంజనీరింగ్ 1 కార్మికులకు సంక్షేమ పథకాలను చెల్లించి వీరి కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించాలని గత ప్రభుత్వంలో జరిపిన

పోరాటాలను ఈ కూటమి ప్రభుత్వం ఇటువంటి ఆంక్షలు లేకుండా అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రకటనల మీద ప్రకటనలు కురిపించి నేడు ఉద్యోగ కార్మిక సంఘాలకు కనిపించకుండానే పర్యటనలు చేస్తున్నారని ఇదేం రాజనీతి అని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెంపు జీవో నెంబర్ 124 సైతం ఆమోదయోగ్యం కాదని తెలిసే ఈ ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించకుండా విడుదల చేసిందని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అలాగే నగరాలు పట్టణాలు విస్తరిస్తున్నాయని రిటైర్మెంట్ కార్మికుల స్థానంలో ఖాళీలు భర్తీ లేకపోగా, డైలీ వేజ్ వర్కర్లను విధుల్లో నుంచి తొలగించి ఉన్న అతి తక్కువ మంది కార్మికులచే పని భారాన్ని పెంచడం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గాడి తప్పుతోందని ఈ దశలో మున్సిపల్ కార్మిక సమస్యలపై సన్నాహక సమ్మెలో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాలు జరిగాయన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం నుంచి రేపు ఆగస్టు 9న మున్సిపల్ కార్మికుల టూల్ డౌన్ సమ్మెను చేపడతామని అప్పటికి రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుంటే ఈ రోగాల సీజన్లో మున్సిపల్ సమ్మెను జరిపి తీరుతామని హెచ్చరించారు. అసంఘటిత రంగా కార్మికుల పరిస్థితి కూడా ఇలాగే దారుణంగా ఉందని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా జరిపే సమ్మెకు ప్రత్యక్షంగా పాల్గొంటామని హెచ్చరించారు. ఏపీ సివిల్ సప్లై గౌడన్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కుమార్ మాట్లాడుతూ సంఘటిత కార్మికులైన మున్సిపల్ కార్మికుల పరిస్థితి కాదని హమాలీల పరిస్థితి కూడా దయనీయంగా ఉందని మా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఆగస్టు9నా జరిగే టూల్ డౌన్ జయప్రదం చేద్దాం అన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ ముభారక్, మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మున్సిపాలిటీ అధ్య క్ష, కార్యదర్శులు మస్తాన్, చలపతినాయు డు, సహాయ కార్యదర్శి దేవా, రాదా,చంద్ర, నర్సింహులు, వెంకటరమణ, భాస్కర్ పాల్గొన్నారు.

కరుణాకర్ రెడ్డి సేవలకు దక్కిన ప్రతిఫలం

- బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డుకి ఎంపిక

విశాలాంధ్ర-మదనపల్లె: సహకార సొసైటీలో 2024-25 ఏడాదికి సంబంధించి రైతులకు ఉత్తమ సేవలు అందించిన మదనపల్లె సింగిల్ విండో సీఈవో కరుణాకర్ రెడ్డికి తగిన ప్రతిఫలం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆయనను బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డుకి ఎంపిక చేసింది. బుధవారం మదనపల్లె సింగిల్ విండో కార్యాలయంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాక కార్యదర్శి రాటకొండ మధుబాబు, ఆర్టీసీ 1, 2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా), రాటకొండ సోమశేఖర్, రాజంపేట పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి, పెరవలి మధు, నాగేంద్ర, ప్రవీణ్ రాయల్, మహేష్, జగదీష్ తదితరులు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

వెలిగల్లు రిజర్వాయర్ వరప్రదాయిని

- మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: వైఎస్సార్ వెలిగల్లు రిజర్వాయర్ ఈ ప్రాంతానికి త్రాగునీరు, సాగునీటికి అందిస్తున్న వరప్రదాయిని అని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆయన మండలంలో వైఎస్సార్ వెలిగల్లు, గాలివీడు గ్రామంలో పలు వివాహ, నూతన గృహ ప్రవేశాలకు హాజరై సీనియర్ మైనారిటీ నాయకుడు బాబా ఫక్రుద్దీన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో మొట్టమొదటి జలయజ్ఞంలో భాగంగా వైస్సార్ రిజర్వాయర్ ను పూర్తి చేసి ప్రజలకు అంకితం చెయ్యడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో కుడి, ఎడమ కాలువల ద్వారా రైతాంగానికి రాయచోటి ప్రాంతం, గాలివీడు పట్టణం, నూలివీడు ప్రాంతాల్లో త్రాగునీరు అందించడం జరుగుతోందన్నారు. వెలిగల్లు గ్రామంలో కూడా అప్పటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఒక మోడల్ కలనీగా ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి

హయాంలో పల్లెలకు పల్లెలే కాలనీలు ఏర్పాటు చేసి పేదప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ డీసీపీ జిల్లా సుదర్శన్ రెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి, పార్టీ కన్వీనర్ యదుభూషన్ రెడ్డి, సర్పంచ్లు చన్న కేశవ రెడ్డి, రామాంజులు రెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ రామణారెడ్డి, మైనార్టీ నాయకులు ఖలీల్, మహిళ అధ్యక్షురాలు నాగేశ్వరమ్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్రమణ రెడ్డి, ఇందుకూరి వెంకటరమణారెడ్డి, విశ్వనాథ రెడ్డి, బీసీ నాయకుడు రెడ్డి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్ ప్రశ్నార్ధకం

- ఎంఈవో చంద్రశేఖర్

విశాలాంధ్ర-పులివెందుల: మత్తు పదార్థాలతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారుతుందని ఎంఈవో చంద్రశేఖర్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి అధ్యక్షతన మాదక ద్రవ్యాల నివారణ పై నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి కారణంగా ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాలు విచ్చిన్నం అవుతున్నాయని, కుటుంబంలోని పెద్దలు ఈ వ్యసనాలకు బానిస అవ్వడంతో భావి భారత పౌరులుగా తయారు కావలసిన పిల్లల అభివృద్ధి లో కుంటుపడటం కుటుంబం లోని పరిస్థితుల కారణంగా పిల్లలు చిన్న వయసు లోనే అసాంఘిక కార్యకలాపాలకు గురి అవుతున్నారన్నారు. పొగాకు కౌన్సిలర్ సుమలత మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో పొగాకు, మద్యపానం, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలు, మత్తు పానీయాలకు యువత బానిస అవుతు

ండటంతో మానవ మనుగడకు పెను ప్రమాదంగా ఉందని, తక్షణమే వీటి బారి నుండి బయట పడేందుకు పులివెందుల, కడప రిమ్స్ లాంటి ప్రభుత్వ ఆసుపత్రు లలో మత్తు నియంత్రణ కేంద్రాలు ఉన్నాయని ఆ కేంద్రాలను సంప్రదించి మత్తు నియంత్రణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా టీబీ కౌన్సిలర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ధూమపానం, మద్యపానం లాంటి వ్యసనాలతో ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు క్యాన్సర్ లాంటి దీర్ఘ కాలిక వ్యాధులతో కుటుంబం ఆర్థికంగా వెనుకబడుతుంది అన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు అతిథులు, విద్యార్థినీల చేతుల మీదుగా మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాను తెలియజేసే పోస్టర్లు విడుదల చేశారు.

జయచంద్రారెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

విశాలాంధ్ర-మదనపల్లె: టిడిపి తంబళ్లపల్లె ఇన్‌ఛార్జ్ అని చెప్పుకుంటున్న దాసరపల్లి జయచంద్రారెడ్డి వెంటనే కన్నెమడుగు దాయాదులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కన్నెమడుగు దాయాదులు రవిశంకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డిలు అన్నారు. బుధవారం బసినికొండలోని ఎంపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కన్నెమడుగు గ్రామం, చిన్న మాచిరెడ్డిపల్లెలో గత మూడు శతాబ్దాల క్రితం పూర్వీకులు అవుదేవర దేవస్థానంలో వీరభద్రస్వామి ఆలయాన్ని నిర్మించారన్నారు. ఈ తరుణంలో జయచంద్రారెడ్డి ఆలయ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించాడే తప్ప పనులు ముందుకు సాగడానికి సహకరించలేదని ఆరోపించారు. తాము ఎండోమెంట్ అధికారులను సంప్రదించి ఎట్టకేలకు ఆలయ నిర్మాణం పూర్తి చేశామన్నారు. జయచంద్రారెడ్డి వెంటనే కన్నెమడుగు దాయాదులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే మా గ్రామాల్లో అడుగు పెట్టనివ్వమని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిందు కుమార్ రెడ్డి, చిన్న రెడ్డి, యుగంధర్ రెడ్డి, వెంకట్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కొరత లేకుండా చూస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వాల్మీకిపురం: వినియోగదారులకు విద్యుత్ కొరత లేకుండా చూసేందుకు కృషి చేస్తామని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని టి చాకిరేవుపల్లిలో నూతనంగా నిర్మించిన సబ్‌స్టేషన్‌ను మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ కృష్ణారెడ్డి, పార్టీ మండల ప్రెసిడెంట్ గుర్రం మల్లికార్జున్రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల వినియోగదారులకు, వ్యవసాయానికి విద్యుత్ కొరత, సమస్యలు లేకుండా చూడటానికి 33/11కెవి సబ్‌స్టేషన్లు ప్రారంభించినట్లు ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు వల్లిగట్ల రమణ, చంద్రమౌళి, కోసూరు రమేష్, రాజేంద్ర ఆచారి, నారాయణ, చాను, రాజగోపాల్, మురళి, సాంబ, సాదిక్, రెడ్డప్ప, ప్రభాకర, శేషరెడ్డి,

ద్వారకనాథరెడ్డి, చంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, యూసుఫ్, ఆది, ఆనంద, రామకృష్ణ, సైద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పీలేరులో..

విశాలాంధ్ర-పీలేరు: మండలంలోని దొడ్డిపల్లిలో రూ.3.50 కోట్లతో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ దొడ్డిపల్లి ఇన్‌ఛార్జ్ నారే సతీష్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడే శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర- రాయచోటి : రాయచోటి నియోజకవర్గం లోని రైతులు పండించిన పంటలు నిల్వ ఉంచేందుకు శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయాలని సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు అన్నారు బుధవారం స్థానిక సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో రాయచోటి నియోజకవర్గ 7వ మహాసభ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా రైతులు టమోటా మామిడి మొదలైన పంటలు పండించి గిట్టుబాటు ధర లేక పొలాల్లోనే వదిలేస్తారు ప్రభుత్వాలు మాత్రం కనీస మద్దతు ధర ప్రకటించకుండా వారు పండించిన పంటలు నిల్వ ఉంచుకునేందుకు ప్రభుత్వం తరపునుండి ఎటువంటి శీతల గిడ్డంగులు గాని అందుకు తగ్గ పరిశ్రమలు లేకపోవడంతో ప్రతి ఏటా రైతులు తీవ్రంగా నష్టపోతారు టమోటా ఆధారిత పరిశ్రమ మామిడి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గ నూతన కమిటీని ఎంపిక చేశారు నియోజకవర్గ లికార్యదర్శిగా సిద్దిగాళ్ళ శ్రీనివాసులులి సహాయ కార్యదర్శిగా జక్కుల వెంకటేశు కార్యవర్గ సభ్యులుగా ఎం సుమిత్ర పి కోటేశ్వరరావు వంగిమల రంగారెడ్డి కే ఓబులేసు బి రమేష్ నాయక్ జగన్ బాబు తోపాటు 19 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి వి మహేష్ తెలిపారు.

పార్లపల్లిలో వీధి కుక్కలు స్వైరవిహారం

పదిమందికి పైగా గాయాలు - చిన్నారులపై తీవ్ర దాడి

విశాలాంధ్ర - లింగాల : లింగాల మండలం లోని పార్లపల్లి గ్రామంలో బుధవారం వీధి కుక్కలు స్వైరవిహారం చేశాయి. వీధిలో తిరుగుతున్న వీటిని గమనించిన స్థానిక ప్రజలపై ఆకస్మికంగా దాడి చేసి పదిమందికి పైగా తీవ్ర గాయాలు కలిగించాయి.ఈ దాడిలో ప్రణయ్ చౌదరి (వయసు 7), అఖిల్ రెడ్డి (వయసు 9)అనే చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. ఇంకా ఎనిమిది మందికి పైగా స్థానికులు కూడా కుక్కల దాడికి గురై ఆసుపత్రికి తరలించబడ్డారు. వీరిలో చాలామందికి చేతులు, కాళ్లపై గాయాలయ్యాయని సమాచారం. ప్రణయ్ చౌదరి నీ ముఖం మీద దాడి చేసి కరవడం తో తీవ్రంగా గాయపడ్డాడు.దాడి అనంతరం గ్రామంలో భయానక వాతావరణం నెలకొంది. పిల్లలు బహిరంగంగా ఆడుకునే స్థితి ప్రజలు బయటకు వచ్చే పరిస్తితి లేకుండా పోయింది. పిచ్చికుక్కల వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇకనైనా గ్రామాన్ని వీధికుక్కల బారి నుంచి తప్పించండి అంటూ స్థానికులు అధికారులను వేడుకుంటున్నారు. పశుసంవర్ధక శాఖ, పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలి అంటూ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ తక్షణమే ప్రారంభించాలి :ఏఐవైఎఫ్

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు డా"బి ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య కడప జిల్లా అధ్యక్షులు పెద్దల వల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కోట్లనరకు పైగా నిరుద్యోగులు ఉన్నారని వీళ్లందరూ పోటీ పరీక్షలకు సిద్ధపడుతూ ప్రైవేటు కోచింగ్ సెంటర్లకు వెళ్లే స్తోమత లేక ఇంటిదగ్గర చదివితే ఉద్యోగాలు వస్తాయని నమ్మకం లేక ఎస్సీ ఎస్టీ బీసీ నిమ్న వర్గాలకు చెందిన నిరుద్యోగులు పరిస్థితి ఆందోళనకరంగా ఉంది వీరికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ స్టడీ సర్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లా కేంద్రాల్లో సెంటర్లు ఏర్పాటు చేసి ఉచిత శిక్షణ ఇవ్వాలని కోరారు. జూలై 20వ తేదీన రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి నిరుద్యోగ యువతకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ ద్వారా పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ తొందరలో ప్రారంభిస్తామని ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలోని విశాఖపట్నం ,విజయవాడ, తిరుపతి అంబేద్కర్ స్టడీ సర్కిల్ కేంద్రాలలో బ్యాంకు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు వంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణ కోసం అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరిస్తామన్నారు.పోటీపరీక్షలకు వరుస నోటిఫికేషన్లు వస్తున్న సందర్భంగా పేద నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్లో భాగంగా ఎన్డీఏకూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.ఎంతోమంది ఐఏఎస్ ,ఐపీఎస్, గ్రూప్ వన్, బ్యాంక్ మరియు ఎన్నో రంగాలలో అధికారులుగా తయారుచేసినటువంటి, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు దీటుగా పేరు పొందినటువంటి డాక్టర్ బి.ఆర్ స్టడీ సర్కిల్స్ నిరుపయోగంగా ఉన్నాయి. ఇప్పటికైనా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మేల్కొని ఈ స్టడీ సర్కిల్లను పునః ప్రారంభించి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ తక్షణమే ప్రారంభించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ జిల్లా నాయకులు మధు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలి : సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో ఆగష్టు 1 శుక్రవారం సాయంత్రం బొప్పాయి రైతులకు, వ్యాపారులకు జరిగిన సమావేశంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్,వ్యాపారులు, రైతులు సమన్వయంతో తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన పేర్కొన్నారు.వ్యాపారులు బొప్పాయి కిలోపై రూపాయి తగ్గించి అన్యాయం చేస్తున్నారని రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడంతో తక్షణం రైతులతో, వ్యాపారులతో సమావేశ పరిచి రేటు సమస్యను పరిష్కరిం చాలని కలెక్టర్ రాజంపేట సబ్ కలెక్టర్ ఆదేశించారు.వెంటనే బుధవారం సాయం త్రం తహశీల్దార్ కార్యాలయంపైన సమావేశ హాల్ లో రైతులకు, వ్యాపారులకు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో రాజం పేట సబ్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటో తారీఖున జరిగిన సమావేశంలో ఆగష్టు 6 తారీఖు నుండి బొప్పాయి కిలో రూ.10 చొప్పున రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కలెక్టర్ ఆదేశించార న్నారు. అదే ప్రకారం వ్యాపారులు నడుచు కోవాలన్నారు. ధరలలో తేడా రాకూడ న్నారు. వ్యాపారులు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుంటే సహించ మన్నారు. వ్యాపా రులు కొనుగోలు చేసే ధరకు,దళారులు రైతులకు చెల్లించే ధరకు వ్యత్యాసం ఉండ న్నారు. బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఇతర రాష్ట్రాలలో వర్షాల కారణంగా మార్కెట్లో బొప్పాయి రేటు తగ్గిందని వ్యాపా రులు సబ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు.నేడు గురువారం మళ్ళీ రైతులతో, వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ కె అమర్ నాథ్, ఎలక్షన్ డిటి గల్లా రమణ,ఆర్ఐ లక్ష్మీదేవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రెటరీ బాబు,ఎఓ సందీప్,వీఆర్ఓ లు, రైతులు, వ్యాపారులు పాల్గొన్నారు.

చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు

సుండుపల్లిలో చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ దిలీప్ గుప్తా

విశాలాంధ్ర - సుండుపల్లె : చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ దిలీప్ గుప్తా బుధవారం తెలిపారు. మారుమూల సుండుపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చిన్న పిల్లల వైద్యునిగా నెల రోజుల క్రితం బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. చాలామంది చిన్న పిల్లలకు వైద్యం చేయించడం కోసం రాయచోటి పీలేరు తిరుపతి కడప వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లే అవకాశం లేకుండా మొట్టమొదటిసారి సుండుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చిన్న పిల్లల వైద్యున్ని నియమించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని అన్ని గ్రామ పంచాయతీల ప్రజలు గుర్తించుకోవాలని కోరారు. సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవకాశం లేదని సుండుపల్లి మండల కేంద్రంలోని మెరుగైన వైద్యాన్ని అందిస్తానని అన్నారు. అనంతరం పలు సమస్యల నిమిత్తం చిన్నారులను తల్లిదండ్రులు తీసుకొచ్చి వైద్యం చేయించుకున్నట్లు తెలిపారు.

ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం-టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి తనయులు ముక్కా సాయి వికాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అనంతరాజుపేట గ్రామపంచాయతీలో పర్యటించారు.స్థానిక సమస్యలపై దృష్టి సారించారు.స్థానిక ప్రజల విన్నపం మేరకు ప్రభుత్వ పాఠశాలకు సిసి రోడ్డు, కరెంట్ సరఫరా,వాటర్ పైప్ లైన్,తాగు నీటి బోరు వేయించి మంచినీటి కొరత తీరుస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలను అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత మాజీ సర్పంచ్ కోడూరు జనార్దన్ నాయుడు,బత్తిన వేణుగోపాల్ రెడ్డి,ఆకేపాటి సుకుమార్ రెడ్డి, ఉడుం శివకుమార్ రెడ్డి స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి శక్తివంతమైన సాధనం సమాచార హక్కు చట్టం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి ఒక శక్తివంతమైన సాధనమని ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం బాషా అన్నారు. సమాచార హక్కు చట్టం - 2005 ఏర్పాటై 20 ఏళ్ళు పూర్తి అవుతున్న సందర్భంగా ఆర్.టి.ఐ మీద జోనల్ (కడప కర్నూలు చిత్తూరు అనంతపురం) స్థాయి పోటీలు కడపలోని ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో (స్వయం ప్రతిపత్తి) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం బాషా మాట్లాడుతూ విద్యార్థులు సమాచార హక్కు చట్టం గురించి పూర్తి అవగాహన పెంచుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్నీ రీజనల్ జాయింట్ డైరెక్టర్ డా. డి.నాగలింగ రెడ్డి మార్గదర్శకత్వంలో నిర్వహించామని

తెలిపారు. విజేతలు రాష్ట్రస్థాయిలో ఈనెల 11వ తేదీన విజయవాడలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు.పోటీలకు న్యాయనిర్ణేతలుగా యోగి వేమన యూనివర్సిటీ జర్నలిజం విభాగం అకడమిక్ కన్సల్టెంట్ డా. తుమ్మలూరు సురేష్ బాబు హాజరై మాట్లాడుతూ సుపరిపాలనకు ఆర్.టి.ఐ గొప్ప ఆయుధం అన్నారు.జ్యూరీ మెంబర్ కడప లీగల్ కౌన్సిలింగ్ అడ్వకేట్ శాంత పలు సూచనలు చేశారు.
పోటీలలో విజేతలు..
వ్యాసరచన: కేఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఆర్ సి పరిధిలోని ఓమేశ్వరి వాణి, కె.టి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాయదుర్గం. వక్తృత్వం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనంతపురం ఎన్ఆర్సి పరిధిలోనీ ఎ. మదిహా,ఎన్ ఎస్ వి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, హిందూపురం. వాదన (డిబేట్) జట్టు: ఎస్. అకిఫా బటోల్, షేక్ జేబా, ఎస్.కె.ఆర్ అండ్ ఎస్కేఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల, కడప. క్విజ్ జట్టు: ఎస్ కే ఆర్ మరియు ఎస్కేఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల అటానమస్ ఎన్ఆర్సి పరిధిలోని వై. పూజిత, బి.సాలమ్మ, ఎం.కీర్తి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, పులివెందుల ఉన్నారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను నోడల్ రిసోర్స్ సెంటర్ ప్రిన్సిపాళ్లు, కళాశాల అధ్యాపక బృందం ప్రశంసా పత్రం, మొమెంటోతో అభినందించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మిక తనిఖీ

విశాలాంధ్ర,-బ్రహ్మంగారిమఠం : జిల్లా వ్యాధి నిరోధక టీకాలాధికారి ఉమామహేశ్వర్ రెడ్డి బుధవారం బి.మఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం వ్యాధి నిరోధక టీకాల గదిని, అలాగే వ్యాధి నిరోధక టీకాలు పై ఆరా తీసి రికార్డులను మరియు కోల్డ్ చైన్ సిస్టం మెయింటెనెన్స్ పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఆసుపత్రి నందు ప్రసవములు తప్పనిసరిగా చేయవలెనని ఆదేశించారు. తదుపరి ఇమునైజేషన్ స్టేషను తనిఖీ చేయడం జరిగింది. సకాలంలో పిల్లలకు,గర్భవతులకు టీకాలు అందించవలెనని తెలియజేస్తూ, రికార్డులను పరిశీలించి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం.హెచ్.ఓ మల్లేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి సంపత్ కుమార్,సిహెచ్ఓ మునిరెడ్డి, సూపర్వైజర్ లు పుష్పరాజ్, ఆశ కార్యకర్తల సూపర్వైజర్, రమణమ్మ, ల్యాబ్ టెక్నికల్ అధికారి రమణ కుమార్, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు హెల్త్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలోనే ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు

అంజద్ భాష, సురేష్ బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని ప్రజలకు అన్ని పథకాలు కులం మతం చూడకుండా అందించడం జరిగిందని మాజీ ఉప ముఖ్య మంత్రి అంజన్ బాషా, మేయర్ సురేష్ బాబులు అన్నారు. బుధవారం కడప నగరంలోని 34వ డివిజన్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ జనరల్ సెక్రెటరీ- 34 డివిజన్ కార్పొరేటర్ అలీ అక్బర్ ఆధ్వర్యంలో "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు చేసిన వాగ్దానాలు, మోసాలు గురించి ప్రజలకు వివరించారు. అంజాద్ భాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా ఒక్క పథకం కూడా అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో. సీనియర్ నాయకులు సుభాన్ భాష, ఎన్.ఆర్.ఐ ఇలియాస్ బిహెచ్, డిష్ జిలాని, పవర్ అల్తాఫ్, ఆరిఫుల్ల, కరీముల్లా, గౌస్ చాక్లెట్, జై చంద్రారెడ్డి, జమీల్, రాష్ట్రస్థాయి నాయకులు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, మండల అధ్యక్షులు, జిల్లా, నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గాలివీడులో 32.2 మి.మీ వర్షపాతం

విశాలాంధ్ర-గాలివీడు : మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి 32.2 మి.మీ వర్షపాతం నమోదైనట్లుగా ఏఎస్ఓ శ్రీదుర్గ తెలిపారు.వర్షం లేక భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్న తరుణంలో మంగళవారం ఓ మోస్తారు వర్షం కురవడంతో రైతుల్లో ఆనందం వెల్లువిరిసింది. వెలిగల్లు ప్రాజక్టు కుడి కాలువ నుండి 0.5 టీఎంసీల నీటిని ఇప్పటికే విడుదల చెయ్యగా,ఎగువ ప్రాంతం నుండి వరద వచ్చి ఇన్ ఫ్లో పెరిగితే గానీ జలాశయం నీటి మట్టం పెరిగే అవకాశం లేదని రైతులు అభిప్రాయపడుతున్నారు.

వివాహిత అదృశ్యం: కేసు నమోదు

విశాలాంధ్ర -మైలవరం : మండలంలోని ఓ వివాహిత అదృశ్యం అవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మైలవరం ఎస్సై శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. బుచ్చం పల్లె గ్రామానికి చెందిన మూడే తేజేశ్వరి 25 సంవత్సరాలు జూలై 16వ తేదీ జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా ఉదయం ఎనిమిది గంటలకు పనికి వెళ్లి తిరిగి రాలేదని ఆమె భర్త మూడే కేసాలు నాయక్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సదరు ఫోటోలోని వివాహిత ఆచూకీ ఎవరికైనా తెలిస్తే నెంబర్ 9121100608 మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ డిమాండ్

విశాలాంధ్ర-జమ్మలమడుగు : పట్టణంలోని ఆటోలకు మున్సిపల్ అధికారులు స్టాండ్లను ఏర్పాటు చేయాలని సిపిఐ జమ్మలమడుగు నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో విలేకరులతో మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల కాలం నాటి నుంచి ఆటో కార్మికులు పట్టణాన్ని నమ్ముకొని జీవిస్తున్నారని. ఏటేటా నిరుద్యోగ సమస్య పెరగడం వల్ల నిరుద్యోగ యువత బ్రతుకుతెరువు కోసం ఇటువైపు వస్తున్నారని. అదేవిధంగా పట్టణంలో జనాభా పెరగడం వల్ల ఆటోలో ఎక్కువ అయ్యాయని మున్సిపల్ అధికారులు తక్షణమే పట్టణంలోని ఆటోలకు ప్రొద్దుటూరు తరహాలో స్టాండ్లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి రుణాలు ఇవ్వాలని. కనీసం సొంత ఇంటి లేని ఆటో కార్మికులు చాలామంది ఉన్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లుల మంజూరు చేసి ఆటో కాలనీ ఏర్పాటు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రాంప్రసాద్ ఆటో యూనియన్ నాయకులు విజయ్ సుమన్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లిలో ఎమ్మెల్యే షాజహాన్ భాషకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-మదనపల్లె: సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం వేంపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే షాజహాన్ భాషకు బైగారి రాజా నాయుడు భారతీయ నాయుడు దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు బళ్లారి డ్రమ్స్, బాణాసంచా పేలుస్తూ అడుగడుగునా మంగళ హారతులతో పెద్ద ఎత్తున మహిళలు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకుంటూ, తమతో పాటే ఉన్న అధికారులకు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని, ఉప్పరపాలెంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఐదేళ్ల అధికారంలో ఉన్న వైసిపి పాలనలో రాష్ట్రంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల మొత్తాన్ని ఏడాదిలోపే కూటమి ప్రభుత్వం అందించి ప్రజలను ఆదుకుందని గుర్తు చేశారు, అన్నదాత సుఖీభవ పేరుతో ప్రతి రైతుకు పెట్టుబడి సాయం అందించి రైతుల పక్షాన తెలుగుదేశం ఉంటుందని చాటి చెప్పారని అన్నారు, తల్లికి వందనం పేరుతో ప్రతి బిడ్డకు చదువుకునేందుకు ఆర్థిక సాయం అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదని అన్నారు, వైసిపి దుష్ట పాలన నుంచి రక్షణ కల్పించి ప్రజా పాలన అందిస్తున్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్ షంషీర్, బై గారి కిషోర్,ప్రకాష్, సోమశేఖర్ నాయుడు, మధు, వెంకటరమణ, ప్రభాకర్ నాయుడు, బైగారి బాలు, కందిమడుగు రామకృష్ణ, సురేష్, తిరుమల రాజు, జెవి రమణ, రాయచోటి శశి కుమార్, జెసిబి వేణు, ఈశ్వర్ నాయుడు, చిప్పిరి గురునాథ యాదవ్, చెన్న రాయుడు, కంచర్ల మల్లికార్జున నాయుడు, బిల్డర్ రామకృష్ణ, ఎక్స్ జెడ్పిటిసి రంగప్ప, కొత్త ఇండ్లు దొరస్వామి నాయుడు, రఘుపతి నాయుడు, శ్రీనివాస్ నాయుడు, స్నేహ మెడికల్స్ రమేష్ రెడ్డి, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే

టీ తాగుదాం-చర్చించుకుందాం

విశాలాంధ్ర-రాయచోటీ: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్. సూర్యనారాయణ నూతనంగా టీ తాగుతూ చర్చించుకుందాం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుండి 16వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం రాయచోటి హాస్పిటల్ కార్యాలయ ఆవరణంలో రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఉద్యోగులకు రావలసిన పిఆర్ సి, అరియర్, డి.ఎ అరియర్ వాటిని పట్టించుకోలేదు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘమే అన్నారు. సత్వరం ఉద్యోగుల బకాయిల చెల్లింపుకు మార్గాన్ని ఆలోచించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లా ఉద్యోగులు కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా అద్యక్షులు డాక్టర్ లక్ష్మీప్రసాద్, తాలూకా అధ్యక్షులు ఓ.సాయికుమార్, కార్యదర్శి సుజిత్ డాల్, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు రాజా, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ ద్వారా పోటీ పరీక్షలకు

ఉచిత శిక్షణ తక్షణమే ప్రారంభించాలి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య కడప జిల్లా అధ్యక్షులు పెద్దలపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కోటిన్నరకు పైగా నిరుద్యోగులు ఉన్నారని, వీళ్ళందరూ పోటీ పరీక్షలకు సిద్ధపడుతూ ప్రైవేటు కోచింగ్ సెంటర్లకు వెళ్లే స్తోమత లేక ఇంటిదగ్గర చదివితే ఉద్యోగాలు వస్తాయని నమ్మకం లేక ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన నిరుద్యోగులు పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అన్నారు. వీరికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ స్టడీ సర్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లా కేంద్రాల్లో సెంటర్లు ఏర్పాటు చేసి ఉచిత శిక్షణ ఇవ్వాలని కోరారు. తిరుపతి అంబేద్కర్ స్టడీ సర్కిల్ కేంద్రాలలో బ్యాంకు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు వంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తామన్నారు. పోటీపరీక్షలకు వరుస నోటిఫికేషన్లు వస్తున్న సందర్భంగా పేద నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

కాశీలో వరద-బురద విలయం 'పుష్కర' పాపమే

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : భారత వాతావరణ విభాగం (ఐఎండి) జారీ చేసిన హెచ్చరికలు ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్ప పుష్కర్ సింగ్ ధామీ బేఖాతరు చేయడం వల్లనే ఉత్తర కాశీలో జలవిలయం తాండవించిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడపలోని తన కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 10వ తేదీ వరకు ఉత్తరాఖండ్లోని కొండ ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురిసి వరద ముప్పు ఉంటుందన్న వాతావరణ విభాగం చెప్పినప్పటికీ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థమీ నిర్లక్ష్యం వహించాడని ఆరోపించారు. ఉత్తర కాశీలోని ధరాలి గ్రామం పూర్తిగా వరద, బురదతో శిథిలమైందన్నారు. సుమారు వందల మంది గల్లంతు కాగా ఎక్కడ ఎంత మంది చనిపోయారో కూడా తెలియని భయానక పరిస్థితి నెలకొందన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా ఘోర వైఫల్యం చెందినట్లు విమర్శించారు. ఇప్పటివరకు ఎలాంటి సహాయక చర్యలు కూడా చేపట్ట లేదన్నారు.

పొన్నూరు పాలెం కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే

కాలనీలో సిసి రోడ్ల కోసం 30 లక్షలు మంజూరు

విశాలాంధ్ర-మదనపల్లె: పొన్నుటపాలెం పంచాయతీలోని కాలనీలో ఎమ్మెల్యే షాజహాన్ భాష బుధవారం పర్యటించారు. 20 సంవత్సరాలుగా మౌలిక వసతులు లేఖ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసుల ఆహ్వానం మేరకు పర్యటించిన ఎమ్మెల్యే కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలను మంజూరు చేశారు. తాగునీటి కోసం మూడు రోజుల క్రితం కాలనీవాసుల అభ్యర్థన మేరకు బోరు డ్రిల్ చేయించి మోటార్ బిగించి నేడు ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కాలనీలో ఇల్లు మంజూరు చేయించడం జరిగిందని, ఇప్పటివరకు మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తాగునీటి బోరు, సీసీ రోడ్లకు నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవి రమణ, రాయచోటి శశి కుమార్, బై గారి భారతీయ నాయుడు, రాజా నాయుడు, ఈశ్వర నాయుడు, జెసిబి వేణు, మాజీ సర్పంచ్ రామకృష్ణ, గాంధీపురం వాసు, చిప్పిలి గురునాథ్ యాదవ్, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నేతలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందండి

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

విశాలాంధ్ర -రాజంపేట: రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందేందుకు కృషి చేస్తుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ రైతులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని హస్తవరం గ్రామపంచాయతీలో ఉన్నటువంటి వెంకటసుబ్బయ్య పొలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా,నానో డిపిఏ వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు.అంతేకాకుండా నానో యూరియా నానో డిఏపి వాడడం వలన చాలా వరకు ఖర్చు తగ్గించుకోవచ్చని అలాగే లిక్విడ్ రూపంలో యూరియా అందించడం వలన అది మొక్కకు బాగా అంది మంచి దిగుబడులను అందిస్తుందన్నారు. అలాగే ఉద్యానవన శాఖకు సంబంధించిన పంటలలో కూడా దీనిని డ్రిప్ ద్వారా అందించవచ్చని తెలియజేశారు. అనంతరం రైతు పొలంలో నానో యూరియా మరియు ఇఫ్కో నానో డీఏపీ వరి పొలంలో పిచికారి చేయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రాజంపేట శివశంకర్, ఆత్మ బిటిఎం సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి, రాజంపేట డివిజన్ కేంద్రంలో పనిచే స్తున్న రైతు సేవ కేంద్రం సిబ్బంది, ఇఫ్కో సిబ్బంది భాస్కర్ రమేష్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-సంబేపల్లె: సమాచార హక్కు చట్టం 2005పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కిషోర్ నాయక్ తెలిపారు. బుధవారం సంబేపల్లె రైతు భరోసా కేంద్రంలో సమాచార హక్కు చట్టం సంబంధించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం ప్రకారం సంబంధిత రికార్డుల ఆధారంగా సమాచారాన్ని పొందవచ్చు అన్నారు. సమారచార చట్టంలో పొందుపరిచిన పలు అంశాలపై చర్చించి అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రెడ్డి వెంకటరమణ, గ్రామవ్యవసాయ శాఖ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ పథకం అర్హులైన ప్రతి రైతుకు వస్తుంది: ఎడిఎఎస్

విశాలాంధ్ర- రైల్వేకోడూరు : అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం వస్తుంది ఆందోళన చెందవద్దని వ్యవసాయ సహాయ సంచాలకులు (ఎడిఎ)ఎస్ మణి పేర్కొన్నారు. బుధవారం చిట్వేల్ మండలంలోని సిఎం రాచపల్లి పరిధిలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట సాగులో ప్రతి రైతు సూక్ష్మ పోషకాలను వాడితే మంచి దిగుబడులు వస్తాయన్నారు. కాంప్లేక్స్ ఎరువులను దుక్కిలో మాత్రమే వాడాలి తరువాత వాడరాదన్నారు. భూసార పరిక్షల ద్వారా ఎరువులు వాడాలన్నారు. ఎఒ జి సుధాకర్ మాట్లాడుతూ ప్రతి రైతు పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగరాజు రవికుమార్ రాజు ఆత్మ బిటిఎం బండి బాలసుబ్రమణ్యం,నీటి సంఘం అధ్యక్షుడు ధర్మయ్య,సురేష్ కుమార్ రాజు, విహెచ్ఎ లు లక్ష్మినారాయణ, వెంకటాద్రి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చేపల చెరువు వేలంపాటను అడ్డుకుంటాం

- పంచాయతీ ఆదాయానికి భారీగా గండి

విశాలాంధ్ర- పెద్ద తిప్ప సముద్రం: నేడు రాపూరి వాండ్లపల్లి పంచాయతీ కార్యాలయంలో చేపల చెరువు వేలంపాట అడ్డుకుంటామని గ్రామస్తులు తెలిపారు. గతంలో గ్రామస్తులకు తెలియకుండా రంగనాయక చెరువు చేపల వేలం పాట జరుగుతున్నడంతో గ్రామస్తులు వేలంపాటను అడ్డుకోవడంతో చేసేదిలేక అధికారు లు వేలం పాట రద్దుచేసి మరో తేదీ నిర్ణయిస్తామని గ్రామస్తులు కు తెలియజేశారు. అయితే గురువారం వేలంపాట నిర్వహిస్తు న్నట్లు అధికారులు హడావిడిగా నిర్ణయం తీసుకోవడంపై విమర్శలు వస్తున్నాయి. హడావిడి నిర్ణయాలతో గ్రామ పంచాయతీకి వచ్చే ఆదాయంకు గండి పడుతోందని వాపోయారు గతంలో వాయిదా పడిన అధికారులు ఎటువంటి మార్పు రాలేదని మెజారిటీ గ్రామ స్తులకు తెలియపరచకుండా కొద్దిమందితో వేలంపాట నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తు న్నారు. గతంలో అధికారులు ఈసారి వేలంపాటను వారం రోజులు ముందే గ్రామాలలో దండోరా ద్వారా చాటింపు వేసి వేలం నిర్వహిస్తామన్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా రాజ కీయ నాయకుల ఒత్తిడితో అధికారులు ఒక్కరోజు ముందు చాటింపు వేస్తే ఎలా వేలంలో పాల్గొనే వారు పంచాయతీకి ఎటువంటి బకాయిలు ఉండరాదని. సొమ్మును సర్దుబాటు చేసుకోవాలన్న సమయం ఇవ్వకుండా వేలం వేయడం పంచాయతీ ఆదాయానికి గండి కొట్టడమే అని గ్రామస్తులు బాహాటంగా అధికారులపై విమర్శలు చేస్తున్నారు.

తల్లి పాలే బిడ్డకు మొదటి టీకా

విశాలాంధ్ర-సంబేపల్లె: పుట్టిన బిడ్డకు తల్లిపాలే మొదటి టీ కా, ఆరు నెలల పాటు తల్లిపాలు పట్టించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగరత్న, జ్యోతి, ఆదిలక్ష్మి తెలిపారు. బుధవారం రేగడిగుంటవారిపల్లె అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. తల్లిపాల ఆవశ్యకతపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

చెత్త ఎక్కడంటే అక్కడ వెయ్యకుండా

షాపు యజమానులకు అవగాహన కల్పించండి: కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలో చెత్త ఎక్కడంటే అక్కడ రోడ్ల పక్కన వెయ్యకుండా చెత్త తీసుకొని పోయే వాహనాలకు అందించే విధంగా అవగాహన కల్పించాలని కడప నగరం పరిశుభ్రంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కమిషనర్ మనోజ్ రెడ్డి అన్నారు బుధవారం కడప నగరపాలక సంస్థ పరిధిలో మార్నింగ్ విజిట్ లో భాగంగా కోటిరెడ్డి సర్కిల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు డ్రంపింగ్ పాయింట్. పరిశీలించారు మెయిన్ రోడ్లపై ఉన్నటువంటి గార్బేజ్ పాయింట్స్ ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులకు ఆదేశించారు. అలాగనే విష్ణు ప్రియ హెూటల్ పక్కన ఉన్నటువంటి గార్బేజ్ పాయింట్లను తొలగించాలని అధికారులు ఆదేశించారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి చెత్తను నైట్ షిఫ్ట్ లోనే తొలగించాలని ఆదేశించారు. అలాగనే ఎస్పి బంగ్లా ఎదురుగా ఉన్నటువంటి కొబ్బరి బొండాల నుంచి వచ్చిన కొబ్బరి బోండాలను తొలగించాలని.షాపులా ముందు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యాపారస్తులకు తగు సూచనలు ఇచ్చారు. ఫుట్ పాత్ పై ఉన్నటువంటి సి అండ్ డి వేస్ట్ తొలగించాలని అధికారులకు ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్. ప్రభుత్వం చేపడుతున్న అన్న క్యాంటీన్ లో పరిశుభ్రంగా పరిసరాలను ఉంచుకోవాలని భోజనానికి వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచి సౌకర్యం ఉండేలా చూడాలని అన్నా క్యాంటీన్ ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేశారు. మ ధ్యాహ్నం విజిట్ లో భాగంగా -19/1 ఏపీ హెచ్ బి కాలనీ సచివాలయమును తనిఖీ చేశారు సచివాలయ సిబ్బంది టైం కు విధులకు హాజరుకావాలని ఆదేశించారు. సెక్రెటరీల యొక్క అటెన్షన్ తనిఖీ చేశారు. మూమెంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. సచివాలయంలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడి అమానుషం

విశాలాంధ్ర-రాయచోటి: వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై టిడిపి గుండాలు దాడి చేయడం అమానుషం రాజకీయం అంటే ప్రజాబలంతో గెలవాలి తప్ప దాడులు చేసి జనాలను భయభ్రాంతులకు గురిచేసి రిగ్గింగులకు పాల్పడి గెలవడం కాదు గెలుపు అంటే. ప్రజలతో ఎన్నుకోబడాలి అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ ఆరోపించారు. రాయచోటి పట్టణం వైయస్సార్సిపి కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసి ఉంటే ఎందుకు భయపడుతున్నారని, ప్రజలకు మేలు చేయలేదు కాబట్టే దాడులు చేస్తున్నారన్నారు. ప్రజల్లోనే నిలబడి ఓటు అడిగి గెలవండి అంతేగాని సౌమ్యుడు మంచితనానికి మారుపేరైన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై అలాగే వేల్పుల రాముపై దాడి చేయడం దీనికి నిదర్శనం. టిడిపి జెడ్పిటిసి అభ్యర్థి పులివెందులలో ఓడిపోతున్నారు కాబట్టే దాడులకు తెగబడుతున్నారని అన్నారు. టిడిపి పార్టీ రౌడీలను గుండాలను పోషిస్తున్నది అనడానికి ఇది ఉదాహరణ అన్నారు. ఇకనైనా టిడిపి నాయకులు చెప్పే దొకటే నీచపు సంస్కృతిని పక్కనపెట్టి ప్రజల ముందు ప్రజాబలంతో గెలవడానికి ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు శివశంకర్ యాదవ్. బుజ్జిబాబు పాల్గొన్నారు.

గోపురంపై నూతన కలశాల ఏర్పాటు

ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు



విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం ఆలయం రాజగోపురంపై కోతులు పాడుచేసిన కలశాలు ఊడి ఎప్పుడు క్రింద పడతాయేమో ఆ స్థానంలో తిరిగి నూతనగా కలశాలను ఏర్పాట్లు చేశారు. స్థానికులు,భక్తులు మధ్య అంగరంగ వైభవంగా నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, పట్టం గురు ప్రసాద్, కడప జిల్లా దేవదాయ శాఖ, అసిస్టెంట్ కమిషనర్, మల్లికార్జున హాజరయ్యారు, ఆలయ పిక్ పర్సన్, శంకర్ బాలాజీ పర్యవేక్షణలో దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పూజ లు కార్యక్రమాలను చేపట్టారు అనంతరం వేద పండితుల మధ్య, నూతన కలిశాలను, రాజగోపురం పై ఏర్పాటు చేశారు ఈ కార్యక్ర మానికి భక్తులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి దిగవంత మఠాధిపతులు, కుమారులు వెంకటాద్రి స్వామి భద్రయ్య స్వామి వీరభట్లమయ్య దత్తాత్రేయ స్వామి, ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

10న డా.ఎన్ .ఈశ్వర రెడ్డి పుస్తకాల ఆవిష్కరణ



విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : అభ్యుదయ రచయితల సంఘం (అరసం) కడప జిల్లా అధ్యక్షుడు వైవీయూ ప్రొఫెసర్ డా. ఎన్.ఈశ్వర రెడ్డి రచించిన రెండు పుస్తకాల ఆవిష్కరణ సభ కడప సిపి బ్రౌన్ గ్రంథాలయంలో ఈనెల 10 ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు తెలిపారు. నిత్య బాలింత (కవిత్వ సంపుటి) సమాజ హితం- సాహిత్య మతం(సాహిత్య విమర్శా వ్యాస సంపుటి)గ్రంథాల ఆవిష్కరణ సభకు దూర ప్రాంతాల నుండి ప్రఖ్యాత సాహితీ వేత్తలు రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్వికే రెడ్డి అధ్యక్షత వహిస్తారు, ముఖ్యఅతిథిగా ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యం. దొరస్వామి, గౌరవ అతిథులుగా విజయవాడ అడిషనల్ ఎస్పీ లోసారి సుధాకర్, యోగి వేమన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, ఆత్మీయ అతిథులుగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవి ద్యాలయ ఆచార్యులు దార్ల వెంకటేశ్వరరావు, రాజమహేంద్రవరం నుండి తెలుగు భాషాభివృద్ధి సంస్థ అధ్యక్షులు డాక్టర్ గూటం స్వామి, ఇంటాక్ కేంద్రపాలక మండలి సభ్యులు లయన్ కె. చిన్నపరెడ్డి, వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి హాజరవుతారని ప్రకటించారు. జపాన్ ఎన్ఆర్ఐ, సూర్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, డా.గోర్ల సూర్యనారాయణ కృతిని స్వీకరిస్తారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, ప్రాచ్య పరిశోధన సంస్థ సంచాలకులు ఆచార్య పిసి వెంకటేశ్వర్లు నిత్య బాలింత పుస్తకాన్ని పరిచయం చేస్తే, సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్ర పరిశోధకులు డాక్టర్ సి.శివారెడ్డి సమాజ హితం- సాహిత్య మతం పుస్తకాన్ని పరిచయం చేస్తారు. అరసం కడప జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ రాజగోపాల్ రెడ్డి సభా సమన్వయం చేస్తారు.సూర్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ఎం. ప్రభాకర్ నిర్వహణ చేస్తారని తెలిపారు. సాహితీ అభిమానులు, భాషవేత్తలు, పుస్తక ప్రేమికులు, రచయితలు అధ్యాపకులు, విద్యార్థులు,మిత్రులు అందరూ హాజరుకావాలని కోరారు.

హెూరెత్తిన వైయస్సార్సీపీ అభ్యర్థి ప్రచారం



విశాలాంధ్ర - పులివెందుల : పులివెందుల మండల జడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా బుధవారం పులివెందుల మండలంలోని కనంపల్లె గ్రామం లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించి ప్రచారాన్ని హెూరెత్తించారు. పులివెందుల మండల జడ్పీటీసీ అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు వైఎస్ కుటుంబం ఎంతో మేలు చేసిందని ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని, అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని ప్రజలను కోరారు. అభ్యర్థి వెంట కడప ఎంపీ అవినాష్ రెడ్డి కూడా ప్రచారంలో పాల్గొంటూ మీ ఆదరాభిమానాలు ఎన్నటికి మర్చిపోమని వైసిపి పార్టీ అభ్యర్థిగా హేమంత్ రెడ్డికి నిలబడ్డాడని మీ దీవెనలు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రంలో తనిఖీలు

విశాలాంధ్ర-లింగాల: మండలంలోని మురారి చింతల రైతు సేవా కేంద్రాన్ని వ్యవసాయ శాఖ జేడీ చంద్రనాయక్ బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆ సందర్భంగా అక్కడికి వచ్చిన రైతులతో ఆయన ముచ్చటించారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందుతున్న సేవల గురించి ఆరా తీస్తూ రైతులకు సకాలంలో ఎరువులు పంపిణీ చేయాలని అలాగే రైతులు కూడా మోతాదుకు మించి యూరియా వాడితే భూమి సారవంతం కోల్పోతుందని రైతులకు తెలియచేశారు. అదేవిధంగా రైతు సేవా కేంద్ర సిబ్బంది ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ ఆ గ్రామంలో పండించే వివిధ రకాల పంటల సాగులో సస్య రక్షణ చర్యలు, చీడ పీడల నివారణ గురించి తెలియ చేయాలన్నారు. అదేవిధంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన ప్రతి పంట కూడా ఈ క్రాప్ బుకింగ్ చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్, రైతు సేవా కేంద్ర సిబ్బంది శర్ఫుద్దీన్, రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇండ్ల పట్టాలు అందిస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప: ప్రభుత్వం జారీ చేసిన జీవో ద్వారా మాసాపేటలో ఇంళ్లకు త్వరగా పట్టాలు అందిస్తామని ప్రభుత్వ విప్,, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి వారికి హామీ ఇచ్చారు. ఇండ్ల పట్టాలపై బుధవారం మాసా పేటలో స్థానికుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించి పరిష్కరిస్తామని చెప్పారు. 100 సంవత్సరాలుగా ఇండ్లకు పట్టాలు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. తప్పక సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రైతు రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. పులివెందుల మండలం నల్లపురెడ్డి రెడ్డి పల్లె గ్రామం లో కాంగ్రెస్ నాయకులు అట్టహాసంగా ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో హస్తం గుర్తు మీద కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శివ కళ్యాణ్ రెడ్డిని గెలిపించవలసిందిగా అభ్యర్థించారు.

సౌకర్యాలు కల్పిస్తున్నాం

విశాలాంధ్ర-పెద్ద తిప్పసముద్రం: బాలికల వసతి గృహంలో వసతి సౌకార్యాలు కల్పిస్తున్నా మని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శివకుమార్ తెలిపారు. బుధవారం విశాలాంధ్రలో 'వసతి వేదన' శీర్షికన కథనం వెలువడింది. దీనిపై స్పందించిన ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కడుపునొప్పి ఉందన్న బాలికకు ఉపశమనానికి మందులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించిందన్నారు. బాలికకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు వివరించారు. మెరుగైన వసతులు కల్పించేందుకు నిత్యం పర్యవేక్షిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

ఎన్నికల ప్రచార జోరు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని మారెడ్డి లతా రెడ్డి ప్రచారంలో స్పీడ్ పెంచారు. బుధవారం మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈనెల 12న జరిగే ఉప ఎన్నికల్లో తనను జడ్పిటిసిగా గెలిపించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. నల్లపురెడ్డి ప్రజల రుణము తీర్చుకోవడానికి తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు.

నాన్నా, అక్కా క్షమించండి

- చదవలేక పోతున్నా..
- అమ్మ దగ్గరికి వెళ్లిపోతున్నా..
- ఉరి వేసుకుని బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య

విశాలాంధ్ర-మదనపల్లె: నాన్నా, అక్క క్షమించండి.. మీరనుకున్నంత స్థాయిలో చదవలేక పోతున్నా, అమ్మ దగ్గరికి వెళ్లిపోతున్నా అంటూ బిటెక్ విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన బుధవారం మదనపల్లె పట్టణంలో వెలుగుచూసింది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు.. పట్టణంలోని రామారావు కాలనీకి చెందిన సుధాకర్ రెడ్డి, సుగుణ దంపతులకు ముగ్గురు కుమార్తెలు అశ్విని, ప్రసన్న, రెడ్డి శ్రావణిలు ఉన్నారు. సుగుణ మూడేళ్ల క్రితం చనిపోవడంతో తండ్రి సుధాకర్ రెడ్డి అన్నీ తానై చేనేత మగ్గాల పని చేసుకుంటూ ముగ్గురు ఆడపిల్లల్ని పోషించుకుంటున్నాడు. పెద్ద కుమార్తె అశ్విని కి వివాహం చేశాడు. రెండవ కుమార్తె ప్రసన్న డిగ్రీ వరకు చదివి ఇంటిపట్టునే ఉంటోంది. మూడో కుమార్తె రెడ్డి శ్రావణి(19) పులివెందుల జెఎన్టీయూ కళాశాల నందు బిటెక్ రెండో సంవత్సరం చదువుతోంది. కాగా శ్రావణిని శనివారం పండుగ సందర్భంగా సుధాకర్ రెడ్డి మూడు రోజుల క్రితం కళాశాల వెళ్లి ఇంటికి తీసుకొచ్చాడు. ఈ క్రమంలో చదువు ఒత్తిడి నిభరించలేని రెడ్డి శ్రావణి తనపై నాన్న, అక్క పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేస్తానేమోనని తనలో తానే కుంగిపోయి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఈ మేరకు సూసైడ్ నోట్ రాసి 4వ తేదీ రాత్రి ఓసారి ఆత్మహత్యా యత్నానికి పాల్పడి విరమించుకుంది. అయినా తనలో చనిపోవాలని ఆలోచన పెరిగిపోవడంతో 5వ తేదీ మంగళవారం అర్ధరాత్రి నాన్న, అక్క గాఢనిద్రలో ఉన్న సమయంలో తన గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేదుకుంది. ఉదయాన్నే నిద్ర లేచిన తండ్రి సుధాకర్ రెడ్డి కుమార్తె ఉరికి వేలాడుతుండటాన్ని చూసి కుప్పకూలిపోయాడు. గట్టిగా కేకలు వేస్తూ, మరో కుమార్తె ప్రసన్నతో కలిసి ఆర్తనాదాలు చేశారు. స్థానికులు గుమికూడి ఎంతపని చేశావు శ్రావణి అంటూ నిట్టూర్చారు. సమాచారం అందుకున్న రెండో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి మృతురాలు రాసిన సూసైడ్ నోట్ ను స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మిట్స్‌లో పేరెంట్స్ మీట్ ఏర్పాటు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో బిటెక్ చదువుతున్న విద్యార్థులకు పేరెంట్స్ మీట్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ రామనాథన్, మోటివేటర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎడ్యుకేషన్‌పై ఆసక్తితో చదవాలని అన్నారు. కళాశాల విభాగాధిపతి డాక్టర్. పద్మ మాట్లాడుతూ కళాశాలలో చదివే ఇంటర్న్‌షిప్స్‌కు వెళ్లడం ద్వారా ప్రాక్టికల్ నాలెడ్జి పొందవచ్చని, దాని ద్వారా ఉద్యోగ అవకాశాలు కూడా పొందవచ్చన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాలను సకాలంలో ఉపయోగించుకోవాలని అన్నారు. విభాగాధిపతి డాక్టర్ పద్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలి

- మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-మదనపల్లె: అమ్మ పేరుతో ఒక మొక్క నాటి ప్రతీఒక్కరూ పర్యావరణ పరిరక్షణను కాపాడాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బిజెపి జాతీయ నాయకులు నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ పర్యటనలో భాగంగా పొన్నీటిపాలెం పంచాయతీ, రామిరెడ్డి గారి పల్లిలో ముత్యాలమ్మ ఆలయం వద్ద బుధవారం బిజెపి గ్రామీణ అధ్యక్షులు తరిగొండ వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమానికి మాజీ సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఒక చెట్టు కొట్టేసే పరిస్థితి వచ్చినప్పుడు వంద చెట్లను నాటితే గాని పర్యావరణం సమతుల్యతను కాపాడలేమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చెట్లు లేనందునే వాతావరణంలో మార్పులు జరిగి భూకంపాలు, సునామీలు వస్తున్నాయన్నారు. మనం చెట్లను సంరక్షిస్తే మన జీవితాలను మార్చే శక్తి ఆ చెట్లకు ఉందన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న కొల్లేరు సరస్సును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.

రచ్చబండ పేరిట వెంకటరామిరెడ్డి వినూత్న శైలిలో ప్రచారం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా టిడిపి ప ట్టణ మాజీ అధ్యక్షులు మద్దూరు వెంకటరా మిరెడ్డి వినూత్న శైలిలో ప్రచారం నిర్వహిం చారు. రచ్చబండ ద్వారా పూర్వపు రోజులను ఆయన గుర్తుచేశారు. ఉప ఎన్నిక సందర్భంగా ఆయన బుధవారం మండలంలోని నల్లపురెడ్డిపల్లి గ్రామంలో కూటమి అభ్యర్థిని మారెడ్డి లతారెడ్డి తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రచ్చబండ వద్దకు చేరిన కొంత మంది గ్రామస్థులకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. సుపరిపాలన అందించే ప్రభుత్వాలకే ఓటు వేయాలని కోరారు. ఎర్రబల్లి చెరువుకు నెలలో నీళ్లు తెప్పస్తానని ప్రగల్భాలు పలికిని మాజీ ముఖ్యమంత్రి జగన్ పత్తా లేకుండా పోయారన్నారు. అలాగే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా చెరువుకు నీరు తెప్పించలేకపోయారని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎరబల్లి చెరువుకు మోక్షం లభించిందన్నారు. త్వరలో నీటిని కూడా విడుదల చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ప్రస్తుతం పులివెందుల జెడ్పీటీసీ అభ్యర్థి లతారెడ్డికి ఓటు వేస్తే అభివృద్ధి ఏమిటో చూపిస్తామని ఆయన వెల్లడించారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించినట్లు వెంకటరా మిరెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

మాతా శిశు సంరక్షణ భవనం ప్రారంభం

విశాలాంధ్ర-కలికిరి: పట్టణంలోని 30పడకల ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో ఆరు కోట్లతో మాతా శిశు సంరక్షణ కేంద్రం నూతన భవనాన్ని నిర్మించారు. ఆ భవనాన్ని బుధవారం పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వపన్‌కుమార్ రెడ్డి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆసుపత్రిలో మౌలిక వసతులు మెరుగుపరచేందుకు మరింత చొరవ తీసుకుంటానని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిని వందపడకల స్థాయికి ఉన్నతీకరించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. అనంతరం టీబి ముక్త్ భారత్ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సింగల్ విండో ఛైర్మన్ నల్లారి చంద్ర కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ మాలతి, హెచ్‌డిఎస్ కమిటీ సభ్యులు డాక్టర్ వెంకటరమణ రెడ్డి, అస్లాం బాషా, గీత, నాయకులు రెడ్డివారి యోగేష్ రెడ్డి, నిజాముద్దీన్, సనఉల్లా, డాక్టర్ ఆంజనేయులు, అన్నమయ్య జిల్లా అదనపు డిఎమ్‌హెచ్ఓ డాక్టర్ రమేష్‌బాబు, వైద్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర కడప, అన్నమయ్య జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో
పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

కమలాపురం, జమ్మలమడుగు, ఒంటిమిట్ట, దువ్వూరు, వి.యన్.పల్లి, వల్లూరు, చక్రాయపేట, సిద్ధవటం, బద్వేల్ రూరల్, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, గోపవరం, బి.కోడూరు, సి.కె.దిన్నె, కాశినాయన, చిట్వేల్, పుల్లంపేట, చిన్నమండ్యం, కె.వి.పల్లి, కలకడ, కురబలకోట, రైల్వేకోడూరు రూరల్, పీలేరు రూరల్, తంబళ్లపల్లి, నిమ్మనపల్లి, పెనగలూరు, ఓబులవారిపల్లి, మదనపల్లి రూరల్

వివరాలకు: 99855 89444